01-01-2021 ఉదయము : మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనము

" మధురమైన పిల్లలూ -మీరు పావన ప్రపంచంలోకి వెళ్ళాలి కనుక కామమనే మహాశత్రువు పై విజయము పొందాలి. కామజీతులై జగత్‌జీతులుగా అవ్వాలి "

ప్రశ్న :-ప్రతి ఒక్కరు తమ నడవడికల ద్వారా అందరికీ ఏ సాక్షాత్కారము చేయించవచ్చు?

జవాబు :- నేను హంసనా? లేక కొంగనా? ఇది ప్రతి ఒక్కరు తమ నడవడికల ద్వారా సాక్షాత్కారము చేయించవచ్చు. ఎందుకంటే హంస ఎప్పుడూ ఎవ్వరికీ దు:ఖాన్ని ఇవ్వదు. కొంగలు దు:ఖమునిస్తాయి, వికారిగా ఉంటాయి. ఇప్పుడు పిల్లలైన మీరు కొంగల నుండి హంసలుగా అయ్యారు. పారసబుద్ధి గలవారిగా అయ్యే పిల్లల కర్తవ్యము - అందరినీ పారసబుద్ధి గలవారిగా చేయడం.

ఓంశాంతి. ఓంశాంతి అని అన్నప్పుడు మన స్వధర్మము గుర్తు వస్తుంది. ఇంటి స్మృతి కూడా కలుగుతుంది. కాని ఇంట్లోనే కూర్చుండిపోరాదు. తండ్రి పిల్లలము కనుక తమ స్వర్గాన్ని కూడా తప్పకుండా స్మృతి చేయవలసి ఉంటుంది. కావున ఓంశాంతి అనడం వలన మొత్తం జ్ఞానమంతా బుద్ధిలోకి వచ్చేస్తుంది. నేను ఆత్మను, శాంత స్వరూపాన్ని, శాంతి సాగరుడైన తండ్రి సంతానాన్ని. ఏ తండ్రి అయితే స్వర్గ స్థాపన చేస్తారో, ఆ తండ్రియే మనలను పవిత్ర శాంతి స్వరూపులుగా చేస్తారు. ముఖ్యమైన విషయము పవిత్రత.

ప్రపంచము పవిత్రంగా, అపవిత్రంగా అవుతూ ఉంటుంది. పవిత్ర ప్రపంచములో ఒక్క వికారీ కూడా ఉండరు. అపవిత్ర ప్రపంచంలో పంచ వికారాలున్నాయి అందుకే దీనిని వికారీ ప్రపంచమని అంటారు. అది నిర్వికారి ప్రపంచము. నిర్వికారి ప్రపంచము నుండి మెట్లు దిగుతూ దిగుతూ మళ్ళీ క్రిందకు వికారి ప్రపంచములోకి వస్తారు. అది పావన ప్రపంచము, ఇది పతిత ప్రపంచము. అది పగలు అనగా సుఖము. ఇది దారి తెలియక వెతికే రాత్రి. వాస్తవానికి రాత్రిలో ఎవ్వరూ వెతకరు. కాని భక్తిని వెతుకుట(భ్రమించుట) అని అంటారు.

పిల్లలైన మీరిప్పుడు ఇక్కడకు సద్గతిని పొందేందుకు వచ్చారు. ఆత్మలైన మీలో పూర్తి పాపమే నిండి ఉండేది. పంచ వికారాలు ఉండేవి. అందులోనూ ముఖ్యమైనది - కామ వికారము. దాని ద్వారానే మనుష్యులు పాపాత్ములుగా అవుతారు. తాము పతితులమని, పాపాత్ములమని కూడా ప్రతి ఒక్కరికీ తెలుసు. ఒక్క కామవికారము వలన అన్ని అర్హతలను కోల్పోతారు. అందుకే తండ్రి - కామమును జయిస్తే మీరు జగజ్జీతులుగా అంటే నూతన విశ్వానికి అధిపతులుగా అవుతారని చెప్తారు. కావున ఆంతరికములో ఇంత సంతోషముండాలి. మనుష్యులు పతితులైనందున కొంచెం కూడా అర్థము చేసుకోరు. ఏ వికారమూ ఉండరాదని తండ్రి చెప్తారు. ముఖ్యమైనది కామ వికారము. దీనిని

గురించే చాలా గొడవలు జరుగుతూ ఉంటాయి. ఇంటింటిలో ఎంత అశాంతి ఉంది! హాహాకారాలు అవుతూ ఉంటాయి! ఈ సమయంలో ప్రపంచంలో హాహాకారాలు ఎందుకున్నాయి? ఎందుకంటే అందరూ పాపాత్మలే. వికారాల కారణంగానే అసురులని అంటారు. ఈ సమయంలో ప్రపంచంలో పనికివచ్చే వస్తువు ఏదీ లేదని, విశ్వానికి అగ్ని అంటుకోనున్నదని ఇప్పుడు మీరు అర్థము చేసుకున్నారు. ఈ కనుల ద్వారా ఏమేం చూస్తున్నారో వాటన్నింటికి నిప్పు అంటుకుంటుంది. ఆత్మకైతే అగ్ని అంటుకోదు. ఆత్మ సదా భద్రంగా ఉంటుంది, సదా జీవించే ఉంటుంది. ఎప్పుడైనా ఆత్మకుభీమా(×అంబతీఘఅషవ) చేయిస్తారా? శరీరాన్ని భీమా చేస్తారు. ఆత్మ అవినాశి. ఇది ఒక ఆట అని పిల్లలకు అర్థం చేయించబడింది. ఆత్మ అయితే పైన పరంధామంలో ఉండే పంచ తత్వాలకు భిన్నమైనది. పంచ తత్వాలతో ప్రపంచములోని మొత్తం సామగ్రి అంతా తయారౌతుంది. ఆత్మతత్వాలతో తయారు కాదు. ఆత్మ సదా ఉండనే ఉంటుంది. కేవలం పాపాత్మగా, పుణ్యాత్మగా అవుతుంది. పాపాత్మ, పుణ్యాత్మ అని పేర్లు ఆత్మకే ఉంటాయి. పంచ వికారాల వలన ఎంత మలినమైపోతారు! ఇప్పుడు పాపాల నుండి విడిపించేందుకు తండ్రి వచ్చారు. వికారాలే



చరిత్రను పూర్తిగా పాడు చేస్తాయి. స్వభావము, చరిత్ర అని దేనినంటారో కూడా వారికి అర్థము కాదు. ఇది అత్యంత శ్రేష్ఠమైన ఆత్మిక ప్రభుత్వము. పాండవ ప్రభుత్వమని అనకుండా మీది ఈశ్వరీయ ప్రభుత్వము అని అనవచ్చు. మనము ఈశ్వరీయ ప్రభుత్వానికి చెందిన వారమని మీకు తెలుసు. ఈశ్వరీయ ప్రభుత్వము ఏం చేస్తుంది? ఆత్మలను పవిత్రంగా చేసి దేవతలుగా తయారు చేస్తుంది. లేకుంటే దేవతలు ఎక్కడ నుండి వస్తారు? దేవతలు కూడా మనుష్యులే అని మీకు తెలుసు. అయితే వారిని దేవతలుగా ఎవరు చేశారో, ఎలా చేశారో ఎవ్వరికీ తెలియదు. దేవతలైతే స్వర్గములోనే ఉంటారు. అయితే వారిని స్వర్గవాసులుగా ఎవరు చేశారు? స్వర్గవాసులే మళ్ళీ తప్పకుండా

నరకవాసులుగా అవుతారు. వారే మళ్ళీ స్వర్గవాసులుగా అవుతారు. ఈ విషయాలు మీకు కూడా ఇంతకుముందు తెలియదు. మరి ఇతరులకు ఎలా తెలుస్తుంది? ఇది తయారైన డ్రామా అని, ఇక్కడ అందరూ పాత్రధారులని ఇప్పుడు మీరు అర్థము చేసుకున్నారు. ఈ విషయాలన్నీ బుద్ధిలో ఉండాలి. చదువు బుద్ధిలో ఉండాలి కదా, అంతేకాక పవిత్రంగా కూడా తప్పకుండా అవ్వాలి. పతితులుగా అవ్వడం చాలా చెడ్డది. ఆత్మనే పతితంగా అవుతుంది. పరస్పరము వికర్మలు చేసి పతితమౌతారు. పతితులను పావనంగాచేయడమే మీ కర్తవ్యము. పావనంగా అయితే పావన ప్రపంచములోకి వెళ్తారు. ఇది ఆత్మకు మాత్రమే అర్థమౌతుంది. ఆత్మ లేకుంటే శరీరము కూడా నిలవదు, రెస్పాన్స్(బదులు)లభించదు. మనము వాస్తవానికి పావన ప్రపంచంలో నివసించేవారమని ఆత్మకు తెలుసు. ఇప్పుడు తండ్రి అర్థము చేయించారు - మీరు పూర్తి బుద్ధిహీనులుగా ఉండేవారు.

అందుకే పతిత ప్రపంచానికి అర్హులుగా అయ్యారు. ఇప్పుడు ఎంతవరకు పావనంగా అవ్వరో అంతవరకు స్వర్గానికి యోగ్యులుగా అవ్వలేరు. స్వర్గముతో పోల్చడం కూడా సంగమ యుగములోనే జరుగుతుంది. అక్కడ పోల్చలేరు. ఈ సంగమ యుగములోనే మీకు పూర్తి జ్ఞానము లభిస్తుంది. పవిత్రంగా అయ్యే ఆయుధము లభిస్తుంది. ఒక్కరిని మాత్రమే “పతితపావన తండ్రీ! మమ్ములను ఇలా (లక్ష్మి నారాయణులుగా) పావనంగా చేయండి” అని అంటారు. వీరు(లక్ష్మీనారాయణులు) స్వర్గాధిపతులు కదా. మనమే స్వర్గాధిపతులుగా ఉండేవారమని 84 జన్మలు తీసుకుని మళ్ళీ పతితంగా అయ్యామని మీకు తెలుసు.శ్యామము మరియు సుందరము, వీరి పేరు కూడా అలాగే పెట్టారు. కృష్ణుని చిత్రాన్ని నల్లగా తయారు చేసేస్తారు కాని దాని అర్థము తెలియదు. కృష్ణుని గురించి కూడా మీకు ఎంత స్పష్టమైన వివరణ లభిస్తుంది! మనుష్యులు రెండు ప్రపంచాలుగా చేసేశారు. వాస్తవానికి రెండు ప్రపంచాలు లేనే లేవు. ఉండే ప్రపంచము ఒక్కటే. అదే నూతనంగా, పాతదిగా అవుతుంది. మొదట చిన్న పిల్లలు కొత్తగా, ముద్దుగా ఉంటారు. తర్వాత పెద్దవారై ముసలివారిగా అవుతారు. ఈ విషయాలు అర్థం చేయించేందుకు మీరు ఎంతగా తల బాదుకుంటారు! మీ రాజధానిని స్థాపన చేస్తున్నారు కదా. లక్ష్మీనారాయణులు అర్థము చేసుకున్నారు కదా. జ్ఞానము ద్వారా ఎంత మధురంగా అయ్యారు!ఎవరు అర్థము చేయించారు? భగవంతుడు. యుద్ధము మొదలైనవాటి విషయమే లేదు. భగవంతుడు ఎంత వివేకవంతులు, జ్ఞాన సాగరులు! ఎంత పవిత్రులు! శివుని చిత్రము ఎదురుగా వెళ్ళి అందరూ నమస్కరిస్తారు కాని వారు ఎవరో, ఏం చేస్తారో ఎవ్వరికీ తెలియదు. శివకాశి విశ్వనాథ గంగ..... ఇలా కేవలం అంటూ ఉంటారు. అర్థం కొంచెం కూడా తెలియదు. తెలిపించేందుకు వెళ్తే మాకు మీరేం తెలిపిస్తారు, మేము వేదశాస్త్రాలు మొదలైనవన్నీ చదివామని అంటారు. కాని రామరాజ్యమని దేనినాంటారో కూడా ఎవ్వరికీ తెలియదు.

రామరాజ్యమని సత్యయుగమును, నూతన ప్రపంచమును అంటారు. మీలో కూడా ధారణ చేసుకోవడంలో నెంబరువారుగా ఉన్నారు. పూర్తి రాతిబుద్ధి అయినందున కొందరు పూర్తిగా మర్చిపోతారు కూడా. కావున ఇప్పుడు పారసబుద్ధిగా అయినవారి కర్తవ్యం ఇతరులను కూడా పారసబుద్ధి గలవారిగా చేయడం. రాతిబుద్ధి గలవారి నడవడికలు అవే నడుస్తూ ఉంటాయి. ఎందుకంటే హంస, కొంగలుగా ఉంటారు కదా. హంసఎప్పుడూ ఎవ్వరికీ దు:ఖమునివ్వదు, కొంగ దు:ఖాన్నిస్తుంది. కొందరి ప్రవర్తన పూర్తి కొంగ వలె ఉంటుంది. వారిలో అన్ని వికారాలు ఉంటాయి. ఇక్కడకు కూడా అలాంటి వికారులు చాలామంది వస్తారు. వారిని అసురులని అంటారు. వారిని గుర్తించలేము. చాలా సేవాకేంద్రాలకు కూడా వికారులు వస్తారు. నెపాలు చెప్తారు, మేము బ్రాహ్మణులమని అంటారు, కాని అంతా అసత్యమే. దీనిని అసత్య ప్రపంచమని అంటారు. ఆ నూతన ప్రపంచము సత్యమైనది. ఇప్పుడిది సంగమయుగము. ఎంత తేడా ఉంటుంది. ఎవరు అసత్యమును చెప్పేవారుగా, అసత్య కార్యాలు చేసేవారుగా ఉంటారో వారు థర్డ్ గ్రేడ్ (తృతీయ శ్రేణి)లో వస్తారు. ఫస్ట్ గ్రేడ్(ప్రథమ శ్రేణి), సెకెండ్ గ్రేడ్(ద్వితీయ శ్రేణి) వారు ఉంటారు కదా.



తండ్రి చెప్తున్నారు - పవిత్రతకు కూడా పూర్తి ఋజువునివ్వాలి. చాలామంది వీరిద్దరూ కలిసి ఉంటూ పవిత్రంగా ఉండడం అసాధ్యమని అంటారు. కావున పిల్లలు అర్థము చేయించాలి. యోగబలము లేనందున ఇంత సహజ విషయాన్ని కూడా పూర్తిగా అర్థము చేయించలేరు. ఇక్కడ స్వయం భగవంతుడే మమ్ములను చదివిస్తున్నారని ఎవ్వరూ అర్థము చేయించరు. వారు చెప్తున్నారు - పవిత్రంగా అవ్వడం వలన మీరు 21 జన్మలకు స్వర్గాధిపతులుగా అవుతారు. అది అపవిత్ర ప్రపంచము. పవిత్రప్రపంచంలో పతితులెవ్వరూ

ఉండరు. పంచ వికారాలు ఉండవు. అది నిర్వికారి ప్రపంచము, ఇది వికారి ప్రపంచము. మనకు సత్యయుగ చక్రవర్తి పదవి లభిస్తూ ఉందంటే ఒక్క జన్మ పవిత్రంగా ఎందుకు అవ్వము! ఇంత గొప్ప లాటరీ మనకు లభిస్తుంది. కావున సంతోషము కలుగుతుంది కదా. దేవీ దేవతలు పవిత్రంగా ఉంటారు కదా. అపవిత్రుల నుండి పవిత్రంగా బాబానే తయారు చేస్తారు. మాకు ఈ ఆశ ఉందని తెలియజేయాలి. తండ్రే ఇలా తయారు చేస్తారు. తండ్రి తప్ప ఇతరులెవ్వరూ నూతన ప్రపంచాన్ని తయారు చేయలేరు. మనుష్యుల నుండి దేవతలుగా చేసేందుకు భగవంతుడే వస్తారు. వారు వచ్చు రాత్రి మహిమ చేయబడ్తుంది. జ్ఞానము, భక్తి, వైరాగ్యము అని కూడా అర్థము చేయించబడింది. జ్ఞానము అర్ధకల్పము, భక్తి అర్ధకల్పము. భక్తి తర్వాత వైరాగ్యము. ఇప్పుడిక ఇంటికి వెళ్ళాలి. ఈ శరీరమనే వస్త్రాన్ని వదిలేయాలి. ఈ ఛీ-ఛీ ప్రపంచంలో ఉండరాదు. 84 జన్మల చక్రము ఇప్పుడు పూర్తి అయ్యింది. ఇప్పుడు వయా శాంతిధామము వెళ్ళాలి. మొట్టమొదట పరమాత్ముని మాట (విషయము) మర్చిపోరాదు. ఈ పాత ప్రపంచం సమాప్తమవ్వనున్నదని కూడా పిల్లలకు తెలుసు. తండ్రి నూతన ప్రపంచాన్ని స్థాపన చేస్తారు. అనేక మార్లు స్వర్గ స్థాపనచేసేందుకు తండ్రి వచ్చారు.నరకము వినాశనమైపోతుంది. నరకము ఎంత పెద్దది! స్వర్గము ఎంత చిన్నది! నూతన ప్రపంచంలో ఒకే ధర్మముంటుంది. ఇక్కడ అనేక ధర్మాలున్నాయి.ఏక ధర్మాన్ని ఎవరు స్థాపించారు? బ్రహ్మ అయితే చేయలేదు. బ్రహ్మనే పతితము నుండి మళ్ళీ పావనంగా అవుతాడు. పతితుని నుండి పావనంగా అవుతారని నన్ను అనరు. పావనంగా ఉన్నప్పుడు లక్ష్మీనారాయణులనే పేరు ఉంటుంది. బ్రహ్మ పగలు, బ్రహ్మ రాత్రి అని అంటారు. ఇతను ప్రజాపిత కదా. శివబాబాను అనాది రచయిత అని అంటారు. అనాది అను పదము తండ్రికి మాత్రమే వర్తిస్తుంది. శివబాబా అనాది కనుక ఆత్మలు కూడా అనాది. డ్రామా కూడా అనాదియే. ఇది తయారు చేయబడిన డ్రామా. స్వయం ఆత్మకు సృష్టి చక్ర ఆదిమధ్యాంతాలు, దాని గడువును గురించిన జ్ఞానము లభిస్తుంది. ఈ జ్ఞానాన్ని ఎవరిచ్చారు? తండ్రి ఇచ్చారు. మీరు 21 జన్మలకు సనాథలుగా అవుతారు, మళ్ళీ రావణ రాజ్యంలో అనాథలుగా అయిపోతారు. ఇక్కడి నుండే స్వభావాలు చెడిపోతాయి. వికారాలకు వశమైపోతారు. అంతేకాని రెండు ప్రపంచాలేవీ లేవు. మనుష్యులు స్వర్గ - నరకాలు రెండూ ఒక్కటిగా కలిసే నడుస్తాయని అనుకుంటారు. ఇప్పుడు పిల్లలైన మీకు ఎంత స్పష్టంగా అర్థం చేయించబడ్తుంది! ఇప్పుడు మీరు గుప్తంగా ఉన్నారు. శాస్త్రాలలో ఏమేమో వ్రాసేశారు. దారాలు పూర్తిగా చిక్కు పడి ఉన్నాయి. తండ్రి తప్ప ఇతరులెవరూ ఈ చిక్కును విడదీయలేరు. మేము దేనికీ పనికిరాకుండా పోయామని, వచ్చి పావనంగా చేసి మా స్వభావాన్ని సరిదిద్దండి అని వారినే పిలుస్తూ ఉంటారు. మీ స్వభావాలు ఎంతగా పరివర్తనౌతాయి! కొందరు పరివర్తన అయ్యేందుకు బదులు ఇంకా చెడిపోతారు.

నడవడికల ద్వారానే తెలిసిపోతుంది. నేడు మహారథి హంసగా అనబడ్తాడు, రేపు కొంగగా అయిపోతాడు. ఆలస్యమే కాదు. మాయ కూడా గుప్తంగా ఉంటుంది కదా. క్రోధము పైకి కనిపించదు, భౌ - భౌ అని మొరిగేటప్పుడు పైకి కనిపిస్తుంది. తర్వాత ఆశ్చర్యంగావింటారు .... వర్ణిస్తారు..... పారిపోతారు. ఎంతగా దిగజారిపోతారు! పూర్తి రాయిగా అయిపోతారు. ఇంద్రప్రస్థ విషయము కూడా ఉంది కదా. తెలిసిపోతుంది, అటువంటివారు సభలోకి రాకూడదు. జ్ఞానము కొద్దిగా విన్నా స్వర్గములోకి తప్పకుండా రానే వస్తారు. జ్ఞానము ఎప్పుడూ వినాశనమవ్వదు.

ఇప్పుడు తండ్రి చెప్తున్నారు - మీరు పురుషార్థము చేసి ఉన్నత పదవి పొందుకోవాలి. ఒకవేళ వికారాల వశమౌతే పదవి భ్రష్టమైపోతుంది. మీరు సూర్య వంశీ, చంద్ర వంశీయులుగా అవుతారు. తర్వాత వైశ్య వంశీయులుగా,శూద్ర వంశీయులుగాఅవుతారు. ఈ చక్రము ఎలా తిరుగుతుందో మీకిప్పుడు అర్థమయింది. వారు కలియుగము ఆయుష్షే ఇంకా 40 వేల సంవత్సరాలుందని చెప్తారు. మెట్లు క్రిందకు దిగనే దిగాలి కదా. 40 వేల సంవత్సరాలైతే జన సంఖ్య చాలా పెరిగిపోతుంది. 5 వేల సంవత్సరాలకే ఇంతమంది మనుష్యులైపోయారు, తినేందుకు కూడా లభించడం లేదు. మరి ఇన్ని వేల సంవత్సరాలైతే ఎంత వృద్ధి జరుగుతుంది! కావున తండ్రి వచ్చి ధైర్యమునిస్తారు. పతిత మనుష్యులు యుద్ధాలు చేయాల్సిందే. వారి బుద్ధి ఈ వైపు రాదు. ఇప్పుడు మీ బుద్ధి ఎంతగా మారిపోతుందో చూడండి, అయినా మాయ తప్పకుండా మోసము చేస్తుంది. “ ఇచ్ఛా మాత్రమ్ అవిద్య ”. ఏదైనా కోరిక ఉంటే వెళ్ళిపోతారు. పైసాకు కొరగాకుండా అయి పోతారు. మంచి మంచి మహారథులను కూడా మాయ ఏదో ఒక రకంగా మోసగిస్తూనే ఉంటుంది. తర్వాత అటువంటివారు కూడా హృదయాన్ని అధిరోహించలేరు. కొంతమంది పిల్లలు లౌకిక తల్లిదండ్రుల మనసు పైకి ఎక్కలేరు కదా. కొందరుతండ్రినేహతమార్చేవారిగా కూడా ఉంటారు. కుటుంబాన్నే హతమారుస్తారు. మహాపాపాత్ములు ఉన్నారు. రావణుడు ఎలా తయారు చేశాడో చూడండి, ఇది చాలా మురికి ప్రపంచము! దీని పై ఎప్పుడూ మనసును ఉంచరాదు. పవిత్రంగా అవ్వాలంటే చాలా ధైర్యముండాలి. విశ్వచక్రవర్తి పదవి అనే ప్రైజు తీసుకోవాలంటే తప్పకుండా పవిత్రత ముఖ్యమైనది. అందుకే మీరు వచ్చి మమ్ములను పవిత్రంగా చేయండి అని తండ్రిని పిలుస్తూ ఉంటారు. మంచిది.

మధురాతి మధురమైన అపురూపమైన పిల్లలకు మాత - పిత, బాప్‌దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్‌మార్నింగ్ ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

**ధారణ కొరకు ముఖ్య సారము:**

1. మాయ చేసే మోసాల నుండి రక్షింపబడేందుకు ఇచ్ఛా మాత్రమ్ అవిద్యగా అవ్వాలి. ఈ మురికి ప్రపంచము పై మనస్సునుంచరాదు.

2. పవిత్రతకు పూర్తి ఋజువునివ్వాలి. సర్వ శ్రేష్ఠ చరిత్ర(క్యారక్టర్) - పవిత్రత. తమను తాము సరిదిద్దుకునేందుకు తప్పకుండా పవిత్రంగా అవ్వాలి.

వరదానము :- " మీ ఏకాగ్ర స్వరూపం ద్వారా సూక్ష్మ శక్తి యొక్క లీలలను అనుభవం చేసే అంతర్ముఖి భవ "

ఏకాగ్రతకు ఆధారము అంతర్ముఖత. ఎవరైతే అంతర్ముఖులుగా ఉన్నారో వారు లోలోపలే సూక్ష్మశక్తి లీలలను అనుభవం చేస్తారు. ఆత్మలను ఆహ్వానించడం, ఆత్మలతో ఆత్మిక సంభాషణ చేయడం, ఆత్మల స్వభావ-సంస్కారాలను పరివర్తన చేయడం, తండ్రితో సంబంధాన్ని జోడింపజేయడం - ఇలా అత్మల ప్రపంచంలో ఆత్మిక సేవ చేసేందుకు ఏకాగ్రతా శక్తిని పెంచండి. దీని ద్వారా అన్ని ప్రకారాల విఘ్నాలు స్వతహాగా సమాప్తమైపోతాయి.

స్లోగన్ :- సర్వ ప్రాప్తులను స్వయంలో ధారణ చేసి విశ్వ నాటక రంగముపై ప్రత్యక్షమవ్వడమే ప్రత్యక్షతకు ఆధారము. "

-: ఓంశాంతి :-

*విశేష సూచన - ఈ జనవరి మాసం సాకార బాబా స్మృతుల మాసం. స్వయాన్ని సమర్థంగా చేసుకునేందుకు విశేషంగా అంతర్ముఖులుగా అయి సూక్ష్మశక్తుల లీలలను అనుభవం చేయాలి. ఈ మాసమంతా అవ్యక్త ఫరిస్తా స్థితిలో ఉండాలి. మనసు మరియు నోటిని మౌనంగా ఉంచుకోవాలి.*

**జనవరి నెలలో విశేష తపస్య కోసం పాయింట్లు**

**బ్రహ్మ బాబా యొక్క 18 అడుగులు**

1. **తనకున్నదంతా వీలునామా వ్రాసి విల్ పవర్ తో సంపన్నం:**

బ్రహ్మా బాబా మొదటి అడుగుగా తనకున్నదంతా వీలునామా వ్రాసారు. మొదట తన లోపాలను, బలహీనతలను సంపూర్ణంగా వీలునామా చేసారు , ఇంకా, తన స్థూల, సూక్ష్మ సంపదను వీలునామా చేసారు, తరువాత ఏమవుతుంది , ఎలా జరుగుతుంది ... అని ఎప్పుడూ ఆలోచించలేదు. అనుకోవడమే ఆలస్యం, అన్నీ వీలునామా చేసేసారు, అంతే విల్ పవర్ వచ్చింది. అలాగే పిల్లలైన మీరు కూడా ఫాలో ఫాదర్ చేయండి.